**పత్రికాప్రకటన** **కాకినాడ, జూలై 15, 2019.**

**స్పందనలో బాధిత ఎస్.సి. కుటుంబానికి తక్షణం ప్రభుత్వ ఉద్యోగం.**

ఇటీవల హత్యకు గురైన టక్కి శ్రీను భార్య టక్కి కుమారికు జిల్లా విద్యా శాఖలో స్వీపర్ పోస్టుకు ఉత్తర్వులు కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అందించారు. మే 29వ తేదీన రంగంపేట మండలం శింగంపల్లి గ్రామంలో హత్యకు గురైన శ్రీను కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఎస్.సి., ఎస్.టి. (పి.ఓ.ఏ.) చట్ట ప్రకారం తక్షణ నియామకం చేశారు. పెద్దపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన టక్కి శ్రీను ఎస్.సి. మాల వ్యవసాయ కూలీ. ఇతనికి ఇద్దరు కుమారులు సాద్విక్, మహీదర్. భార్య టక్కి కుమారి 5వ తరగతి చదివింది. ఈ కుటుంబానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి జిల్లా కలక్టర్ స్వీపర్ ఉద్యోగానికి ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే ఇద్దరు పిల్లలకు ప్రభుత్వ విద్యను ఉచితంగా అందిస్తామని కలక్టర్ తెలిపారు.

కూలీ నాలీ చేసుకునే తమ కుటుంబానికి ప్రభుత్వం సత్వరం స్పందించి, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడం సంతోషంగా ఉందని, టక్కి కుమారి ప్రభుత్వానికి కృ,జ్ఞతలు తెలిపారు.

**పత్రికాప్రకటన** **కాకినాడ, జూలై 15, 2019.**

**స్పందనలో దివ్యాంగులకు పనిముట్ల పంపిణీ.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో భాగంగా తమకు వినికిడి యంత్రాలు, ఇతర వినియోగ పనిముట్లు అందించడం సంతోషంగా ఉందని పలువురు దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేశారు.

మండపేట మండలం కేసవరం గ్రామానికి చెందిన దివ్యాంగుడైన ఎ.కొండబాబుకు మూడు చక్రాల సైకిల్, అదే విధంగా కిర్లంపూడి మండలం చొల్లంగి గ్రామానికి చెందిన ఎ.గోవిందరావుకు వినికిడియంత్రం 15వ తేదీ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో దరఖాస్తు చేసిన వెంటనే జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి అందించడం రాష్ట్ర ప్రభుత్వం పని తీరుకు నిదర్శనమని దివ్యాంగులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

( సమాచార శాఖ చే జారీ )